

# కర్టెన్ గది

లక్ష్మీ భారతీ రెడ్డి

దగ్గరి బంధువుల పెళ్ళికి అమ్మా, నాన్న, తమ్ముళ్ళు వెళ్ళారు. ఆదివారం కావడంతో నేనూ ఆఫీసుకు వెళ్ళలేదు. ఇంట్లో నేనూ, నా భార్య సౌమ్య ఇద్దరమే మిగిలాం! సౌమ్య వంట చేస్తోంది. మెల్లగా వెళ్ళి ఆమె వెనకనుండి చేతులు వేసి కౌగిలించుకున్నాను.

ఆమె బలవంతంగా విదుల్చుకుంది.

ఆ కోపానికి కారణం రాత్రి అంచుల వరకు అరుదెంచి ఆగిపోయిన రతి యుద్ధమేనని నాకు బాగా తెలుసు.

నిన్నరాత్రి....!

నన్ను తనవైపు తిప్పుకుని తన ఎదకేసి నా ముఖాన్ని అదుముకోవడంతో మెలకువ వచ్చి 'ఏంటిది సౌమ్యా?' అన్నాను మెల్లగా.

ముసిముసిగా నవ్వి నా చేతుల్ని తన భుజాల చుట్టూ వేసుకుంది. మసకమసక వెలుతుర్లో అవి సముద్ర కెరటాల్లా ఎగసెగసి పడ్తున్నాయి.

సరాసరి తను నన్ను పైకి లాక్కుని ముద్దులతో ముంచేస్తోంది.

శ్వాసలు అగ్నిసెగల్లా వున్నాయి. ఆమె జాకెట్ హుక్కులు ఫట్‌మని విడిపోయాయి.



కోరికల కుంపటి సెగ ఎక్కువైంది.

తిన్నగా ఆమెను బుజ్జగిస్తూ 'సౌమ్యా! ఇది హాలు. పక్కన అమ్మ, నాన్న, తమ్ముళ్ళు నిద్రపోతున్నారు. తమాయించుకో ప్లీజ్!!' ఆమె చెవిలో అన్నాను.

ఏమనుకుందో ఏమో? చప్పున ఆగిపోయి అటుతిరిగి పడుకుంది.

ఇది గతరాత్రి సంఘటన! దాదాపు ప్రతిరాత్రీ ఇదే తంతు!

'కోపమా సౌమ్యా! మన ఆనందానికి ఇక్కడ కొన్ని అవరోధాలున్నాయి. ఇది నీకు తెలీంది కాదు' సముదాయిస్తూ అన్నాను.

'ఆకలైనప్పుడు ఆకలి తీర్చాలి అంతేకాని తీరిగ్గా తిండి పెడ్తానంటే ఎలా?'

'ఇంతకూ?' నా మాటలు పూర్తకాకముందే మధ్యలో అడ్డు తగుల్తూ

'మీకో విషయం చెప్పాలి?' ఆమె మాటల్లో కోపం వుంది.

'చెప్పు'

'మనం వేరే కాపురం పెట్టాలి!' ఏ ఉపోద్ఘాతాలూ లేకుండా సూటిగా అందామె.

'ఎందుకు? ఇప్పుడంత అవసరం ఏమొచ్చిందని?'

'ఎందుకో మీకు తెలీదా? మన పెళ్ళై సంవత్సరం అయిపోయింది. అవ్వ సిగ్గు సిగ్గు... మీకున్న ఇంటి సమస్యల వల్ల మొదటి మూడు రాత్రులూ హోటల్ గదిలోనే గడిపాం... మర్చిపోయారా? అంతే... ఆ తర్వాత ఒక్కరోజంటే ఒక్కరోజైనా నవ దంపతుల్లా సరస సల్లాపాల్లో గడిపామా?'

వంటింట్లో మెక్కడం, అందరితోపాటూ హాల్లో పడుకోవడం ఇదేగా రోజువారి తంతు? ఏం? నాకు నా మొగుడితో సరదాగా గడపాలని వుండదా? నాకూ కోర్కెలు వుండవా? మనసుపడి మీ వళ్ళో పడుకుని ముచ్చటిద్దామంటే ఏదీ... ఈ మాయదారి సంత అర్థం చేసుకుని ఎప్పుడైనా ఏకాంతం కల్పిస్తేనా?' ఆవేశంతో రొప్పుతూ అంది.

నిర్వేదంగా నాలో నేనే నవ్వుకొన్నా... ఆమె మాటల్లోనిజం లేదని ఎలా చెప్పను? కాని మా ఇంటి పరిస్థితులు అలాంటివి మరి. ఒక వంటిల్లు, రెండోది హాలు. మరో గది లేకపోవడంతోనే ఈ ఇబ్బందంతాను.

అప్పటికే తెలివికొద్దీ హాల్లో ఓ మూలగా ఓ మంచానికి సరిపడేలా కర్టెన్ గది నిర్మించాను. ఆ కర్టెన్ వెనుకనే మా నిశ్శబ్ద సంసారం!

మా ముద్దులు కూడా శబ్దాన్ని నిశ్శబ్దంగా మింగేస్తుంటాయి.

అలాగని అమ్మా నాన్నల్ని, తమ్ముళ్ళని వీధి అరుగుమీద పడుకోమని చెప్పలేను. మా ఇబ్బందులు వారికీ తెలియనివి కాదు. తెలిసీ ఏం చెయ్యగలరని?

దీనికితోడు ఒకరిద్దరు చుట్టాలొస్తే ఇక ఆ పరిస్థితి వేరే చెప్పాలా?

నా జీతం అంతంతమాత్రమే! ఒక్కడి సంపాదనతో ఇల్లంతా గడవాలి. తమ్ముళ్ళిద్దరూ చదువుకుంటున్నారు.

పోనీ మా ఇంటి దగ్గర్లో ఓ చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని అందులో నేనూ, నా భార్యా ఉందామంటే... దానికి మళ్ళీ అద్దె, ఇతర ఖర్చులు. నా బడ్జెట్ భరించలేదు.

ఇదీ మా ఇంటి రామాయణం!

'ఇప్పటికిపుడు వేరే కాపురమంటే ఎలానే? పెరిగే ఖర్చుల్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి కదా? ఇది జీవితం. వేసే ప్రతి అడుగు ఆలోచించి వేయాలి. లేదంటే ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సివస్తుంది!' కన్విన్స్‌గా చెప్పాను.

'అబ్బో ఇది జీవితమా? నాటకం అనుకున్నాలెండి... నాకు తెలీదండి. మీరేం ఆలోచిస్తారో, చేస్తారో చెయ్యండి. నాకు మాత్రం నా భర్తతో ఆనందంగా గడపడం కావాలి! మన సంసారమే కావాలో లేక ఈ సంతే కావాలో తేల్చుకోండి?'

ఆమె హుకుం జారీ అయింతర్వాత ఆలోచనలో పడ్డం నా వంతయ్యింది.

మధ్యతరగతి మనిషి పరిస్థితే అలాంటిది.... ధైర్యంచేసి ఏ నిర్ణయమూ తీసుకోలేడు!

* * *

సౌమ్య పట్టింపు రోజురోజుకి పెరిగిపోతుండడంతో మా కర్టెన్ గది గత వారం నుండి ఏ చడీచప్పుడుకూ నోచుకోలేదు.

సవాలక్ష ఆఫీసు సమస్యలతో సతమతమై సాయంత్రం ఇంటికొచ్చిన భర్తకు ఓ చిన్న చిర్నవ్వుతో ఎదురొచ్చి కప్పు కాఫీ ఇవ్వకపోయినా పర్వాలేదు. కనీసం గ్లాసుడు మంచినీళ్ళిచ్చి, నుదుటి చెమటను తన పైటకొంగుతో తుడిస్తే చాలనుకుంటాడు భర్త... అది ఏ అదృష్టవంతులకో మరి?

'పిలిచారట?' వీధి అరుగుపై కూర్చున్న నాన్నగారి ప్రక్కనే కూర్చుంటూ అన్నాను గౌరవంగా!

'అవున్రా... నీకో విషయం చెబుదామని!'

'చెప్పండి నాన్నగారూ!'

'ఏం లేదురా... ఓ వారం నుండి సౌమ్య ప్రవర్తనలో చాలా మార్పొచ్చింది. ఇదివరలో అప్పుడప్పుడూ విసుక్కుంటున్నా... చిన్న వయసు, అంతకుమించి అనుభవరాహిత్యం వల్ల మంచేదో, చెడేదో.. ఎలా మాట్లాడాలో తెలీదనుకున్నాం? ఈమధ్య మరీ ఎక్కువైంది. నువ్వుగాని అమ్మాయిని ఏమైనా అన్నావా? లేక మావల్ల ఏమైనా తప్పు జరిగిందా?' నాన్నగారి గొంతులో బాధని గమనించి

'అబ్బే అలాంటివేం జరగలేదు!'

'అది కాదు బాబూ! ఇది చిన్న సమస్యే అనుకుంటే పొరపాటు. ఉన్నట్టుండి ఏ తుఫానూ రాదురా... ముందుగా వాతావరణం మారాలి... చిరుగాలులు మొదలవ్వాలి... చినుకులుగా ప్రారంభమై... ఆపై తుఫాను నాయనా...! చదువుకున్నావు నీకింతకన్నా ఎక్కువ చెప్పలేను. పోనీ ఓ వారంరోజులపాటు ఆఫీసుకు శెలవుపెట్టి అమ్మాయిని ఎక్కడికైనా తీసుకెళ్ళు... ఈ ఇరుకు గదుల్లో ప్రైవసీ లేక నీతో ఆమె ఏం చెప్పాలని కోరుకుంటుందో? ఆమె బాధేంటో విను. ఆ వారం రోజులైనా మీకు ఒకర్నొకరు మనసు విప్పి మాట్లాడుకోగలరు.

రాత్రులు పడుకుంటే ఒకరి శ్వాస మరొకరికి



## మమ్మీతోనే ఇబ్బంది

లకీర్ సినిమా తరువాత నౌహీద్‌కి అవకాశాలు లేకుండా పోయాయి. చూడ ముచ్చటగా వున్న ఈ అమ్మాయికి అడపాదడపా చాన్స్‌లు వచ్చాయి కాని ఆ సినిమాలు తుస్సుమనడంతో అదృష్టం కలిసిరాలేదు. షూటింగ్‌లో నౌహీద్‌తో ఏమీ సమస్యలేదు కాని ఆమె తల్లిని భరించడం కష్టమంటున్నారు నిర్మాతలు. ఆమె గొంతెమ్మ కోరికలకి జడిసి నౌహీద్‌కి అవకాశం ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారు. పైకొచ్చే హీరోయిన్లకు మమ్మీల నీడ అంత మంచిది కాదేమో!

## వ్యాంప్ పాయల్

ఏ క్యా హోరహా హైలో నెగిటివ్ రోల్ వేసి చూపులతోనే నెత్తురు ఉల్చేసే పాయల్ రోహత్గికి డిఫరెంట్‌గా వుండడమంటే ఇష్టం. సాదాసీదా మంచి బాలిక వేషమేస్తే రాని గుర్తింపు వన్నెలాడి పాత్రతో లటుక్కున వచ్చేస్తుందని అంటుంది. రక్త్‌లో విడో వేషమేసి ఏడవడం వల్ల నాలో వున్న టాలెంట్ ఎవరికి తెలుస్తుంది. అందాలను చూపిస్తూ మగవాడిని పెనవేసుకుపోయే పాత్రలో వద్దన్నా జనం నన్ను గుర్తుపెట్టుకుంటారు అని పాయల్ చెబుతోంది. ప్రతి మనిషిలోనూ మంచీచెడూ రెండూ వుంటాయి. మంచిని మాత్రమే లోకానికి చూపిస్తాడు. చెడును దాచుకుంటాడు అని ఫిలాసఫీ మాట్లాడుతోంది. వంపుసొంపులు చూపే కత్తిలాంటి పిల్లని ప్రేక్షకులు గుర్తు పెట్టుకుంటారు కానీ సతీ సావిత్రులను కాదు - ఇది పాయల్ అభిప్రాయం.



విన్పించేంత ఈ చిన్నగదుల్లో మీరేం మాట్లాడుకోలేరని నాకూ తెలుసు'' అంటూ చెమర్చిన తన కళ్ళను తుడుచుకునేందుకు కంటద్దాలు తీసి తుడుచుకుంటూ మళ్ళీ -

'ఏం చెయ్యను బాబూ! నా సంపాదనతో ఇల్లు నెట్టుకొచ్చి, మిమ్మల్నందర్నీ పెంచి పోషించి, ఇదిగో చివరికి ఈ చిన్న ఇంటినే కట్టగలిగాను. ఈ అసమర్థుడైన తండ్రిపై నీకు కోపంగా లేదూ?' వణుకుతున్న నాన్నగారి కంఠధ్వనిని గమనించాను.

'ఎంతమాట నాన్నగారూ! మీరు మాకేదో మిగల్చలేదని మాకేం బాధా లేదు. మీ మాట ఎప్పుడూ కాదనను. అలాగే సౌమ్యను వేరే ఊరికి తీసుకెళ్తాను, మాట్లాడతాను, మీరేం బెంగపడకండి' అని లేస్తుండగా.

'ఆ ఒక్క నిముషంరా!' అంటూ తన ఖద్దరు బనీను పైడు జేబులోంచి కొంత మొత్తాన్ని తీసి నాకిస్తూ 'ఇది అయిదువేలు!' అనిచ్చారు.

'ఈ డబ్బు?'

'వివరాలడక్కు!'

ఆయన వివరాలు చెప్పకున్నా ఆ డబ్బులు ఎలా వచ్చాయో నాకు బాగా తెలుసు! రెండ్రోజుల నుంచి అమ్మ గాజులు ఆమె చేతికి కన్పించడం లేదు.

* * *

ఉదయం నా లంచ్ బాక్సును సర్దుకున్న సౌమ్యను సమీపించి 'హాయ్ సౌమ్యా?' అన్నాను.

'ఊ!' అందామె. ఇంకా కోపం తగ్గలేదని ఆమె జవాబు చెప్పకనే చెబుతోంది.

'సౌమ్యా - ప్లీజ్ కూల్ డియర్. నీకో శుభవార్త!'

'అంత సీన్ లేదులెండి!' మళ్ళీ అదే కోవలో ఆమె సమాధానం.

'లేదోయ్... అంతకన్నా పెద్ద సీనేవుంది. రేపట్నుంచి ఓ వారం రోజులు ఆఫీసుకు లీవు పెట్టాను. ఎందుకంటే నీ కోపతాపాల్ని కసికొద్దీ నమిలేద్దామని... ఏంటా లుక్కు... మునగచెట్టు ఎక్కించద్దనా? హా... హా... హా.. ఆహా.. ఇప్పుడే నువ్వు పప్పులో కాదు ఉప్పులో కాలేశావోయ్!' అంటూ వున్న విషయం వివరించానామెకు.

తనందకు ఎగిరి గంతెయ్యలేదు కానీ దాదాపు అంతపనే చేసి ఓ కమ్మటి ముద్దిచ్చింది.

'ఓయ్... హాయ్.. సెన్సారమ్మా. ఇది పట్టపగలు'

'అందుకే మహాశయా... వేరే కాపురం గురించి నెత్తిన నోరేసుకుని మరీ పోరుతున్నది'.

'సరే.. సరే... సాయంత్రం నేనింటికొచ్చేసరికి వారం రోజులకు సరిపడా మనిద్దరి బట్టలు సర్దుంచు, ఓకేనా డియర్! ఇక నా లంచ్ బాక్సిస్తే నేను తుర్రుమంటా'

'అలాగే... రాత్రికి బాగానిద్రపోండి! ఆ వారం రోజులు నమిలేస్తాను' చిలిపిగా అందామె.

* * *

తిరుపతిలో అంత కాస్ట్లీ, అంత చీపూ కాకుండా వుండే లాడ్జికి సులభంగానే చేర్చాడు ఆటో అతను

'అమరావతి లాడ్జి'. ఇది గ్రూప్ థియేటర్స్‌కు అతి సమీపంలో వుంది.

అడ్వాన్సు వెయ్యి చెల్లించి రూం తీసుకున్నాం.

ఆ రాత్రి!

బ్రా వేసుకోకపోవడం వల్ల పల్చటి తెల్లని నైటీలో ఆమె అందాలు అస్పష్టంగా మత్తెక్కిస్తున్నాయి. ఓసారి ఆపాదమస్తకం గమనించాను.

పరుగున వచ్చి అల్లుకుపోయిందామె. నేనూ ఇక ఆగలేక...! ఒకరి పెదాలు ఒకరికి ఐస్‌క్రీముల య్యాయి. ఇన్నాళ్ళు ఏ శబ్దానికీ నోచుకోని మా ముద్దులు ఏకంగా డిటిఎస్ సౌండ్ సిస్టమ్‌ను చేరుకున్నాయి.

నిద్రను మాత్రం నిద్రపొమ్మని మేం మాత్రం రాసక్రీడల్లో మేలుకున్నాం.

తిరుపతిలో వున్నన్నినాళ్ళు ఇదే వరస!

తిరుమల ప్రయాణం, నామాల స్వామి దర్శనం, ఆకాశగంగ, గోగర్భం, పాపవినాశనం పుణ్యక్షేత్రాలను సందర్శించి, అటుపై తిరుపతిలోని పవిత్ర దేవాలయాలతోపాటు, అలుమేలుమంగాపురం, శ్రీనివాస మంగాపురం ఇవేకాకుండా ఇంకా చిన్నచిన్న దేవతల గుళ్ళన్నీ దర్శించుకున్నాం.

అటుపై సిన్మాలు, షికార్లతో వారం రోజులు ఇట్టే గడిచిపోయాయి.

'థాంక్సండి!' కృతజ్ఞతాపూర్వకమైన స్వరంతో అంది సౌమ్య.

'ఎందుకు?' అడిగాన్నేను.

'ఈ వారం రోజుల్లో నాకు సాక్షాత్తు స్వర్గసౌఖ్యాలు అందించినందుకు!'

'పిచ్చి సౌమ్యా! ప్రతిభర్తా భార్యను సుఖపెట్టాలనే కోరుకుంటాడు. కానీ పరిస్థితుల ప్రభావంచేత అతను ఫెయిలయితే అది అతని తప్పుకాదు. మన విషయంలోనూ జరిగిందదే. టేకిట్ ఈజీ అండ్ నైస్'.